# ప్రతి నీటి బొట్టు విలువైనదే భవిష్యత్‌కు అది కీలకం

CNR
CVSR DIGITAL NEWS

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రయత్నిద్దాం

15 సెప్టెంబర్ 2026 | ప్రత్యేక సంచిక | cvsr.in

# 32 రూపాల్లో కొలువైన గణనాథుడు

హైదరాబాద్ చందానగర్‌లో వినాయక చవితి వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. చలువాది నరసింహరావు-సూక్ష్మ కళాకారిణి శ్రీమతి మల్లి విష్ణు వందన దంపతుల ఇంట బొజ్జ గణపయ్య ఒక్క రూపంలో కాదు.. 32 ప్రతిమల రూపంలో కొలువుదీరి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. పుష్పాలు, పత్రాలు, అరటి ఆకులు, నెమలి అలంకరణలు, దీపాల వెలుగుల నడుమ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మండపంలో గణనాథుడికి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. విభిన్న రూపాల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, సంప్రదాయం-కళాత్మకత మేళవించిన అలంకరణ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఇనుమడింపజేసింది.

విఘ్నేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యాలకు ఈ పూజలో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. కుడుములు, ఉండ్రాళ్లు, వివిధ రకాల ప్రసాదాలు, పండ్లు, కొబ్బరికాయలతో పాటు స్వామివారికి ఇష్టమైన పత్రాలతో నైవేద్యాన్ని సమర్పించారు. దీపారాధన, పుష్పార్చనలతో కుటుంబ సభ్యులు గణపతిని ఆరాధించారు. 32 గణపతి ప్రతిమలు, సంప్రదాయ పూజా సామగ్రి, ప్రత్యేక అలంకరణలతో చలువాది కుటుంబం నిర్వహించిన వినాయక చవితి వేడుక భక్తి, కళాత్మకత కలగలిసిన వేడుకగా ఆకట్టుకుంది.





















## భక్తి వైభవంతో చలువాది ఇంట గణేశుడు